క్లుప్తంగా

జోడో యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు



మాట్లాడుతున్న మేడిపల్లి సత్యం

గంగాధర: చొప్పదండి నియోజకవర్గంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన జోడోయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని చొప్పదండి నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ మేడిపల్లి సత్యం తెలిపారు. గంగాధర మండలంలోని మధురానగర్ కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ.. రెండుసార్లు ఓటమి పాలైనా ప్రజా జీవితంలోనే ఉంటున్నానని, చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్‌కు రాబోయే ఎన్నికల్లో బోడిగె శోభకు పట్టిన గతే పడుతుందన్నారు. సొంతగ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించుకోలేని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పురుమల్ల మనోహర్, బొమ్మరవేని తిరుపతి, వన్నెల రమణారెడ్డి, దుబ్బాసి బుచ్చయ్య, కోల రమేశ్, పులి అంజనేయులు, గంగన్న, కాడె శంకర్, భాస్కర్, లక్ష్మీనారాయణ, వీరేశం, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యావిధానం పుస్తకావిష్కరణ...



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నవీన్ మిట్టల్

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల సహాయాచార్యులుగా పనిచేస్తున్న డా.పాలకుర్తి దినకర్ సంపాదకత్వంలో జాతీయ విద్యావిధానం-2020పై ఆంగ్లంలో వెలువడిన 'రిఫార్మింగ్ ఇండియన్ హయ్యర్ ఎడ్యుకేషన్ సిస్టమెల్ ఆఫ్ ఎన్ఈపీ 2020 ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ పుస్తకాన్ని కళాశాల విద్యాకమిషనర్ నవీన్‌మిట్టల్ హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల జాయింట్ డైరెక్టర్లు డా.రాజేందర్ సింగ్, డా.యాదగిరి కళాశాల అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డా.డి.టి.చారి, కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.ఇందిరాదేవి, అధ్యాపకులు గొడిశాల పరమేశ్, వైస్ ప్రిన్సి పాల్ పి.ఎల్.ఎస్.మూర్తి ఉన్నారు.

రేవంత్ సభను విజయవంతం చేయండి



భవానిని సన్మానిస్తున్న నాయకులు

గన్నేరువరం: నేడు కరీంనగర్‌లో నిర్వహించే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగసభను విజయవంతం చేయాలని మండల ఇన్‌చార్జీ భవానిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా బుధవారం మండలకేంద్రం గన్నేరువరంలో సమావేశం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు చిట్కూరి అనంతరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి దేశరాజ్ అనిల్, బీసీసెల్ అధ్యక్షుడు రవీందర్, గంప మహేశ్, మల్లేశం, చంద్రారెడ్డి, భూపతి, సతీశ్‌రెడ్డి, అనిల్, నవీన్, రాములు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



సుమలతను సన్మానిస్తున్న జీపీ సభ్యులు

రామడుగు: మండలంలోని కొక్కెరకుంట జీపీ కార్యాలయంలో బుధవారం మహిళాదినోత్సవం సందర్భంగా కరీంనగర్‌కు చెందిన ప్రముఖ వైద్యురాలు సుమలత ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా వైద్యపరీక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్యురాలు సుమలతను శాలువతో సన్మానించారు. సర్పంచ్ అభిషేక్‌రెడ్డి, ఉపసర్పంచ్ అంజయ్య, ఎంపీటీసీ హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

'ఆకాశ సముద్రాలు' పుస్తకావిష్కరణ

కరీంనగర్ కల్చరల్: తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో కవయిత్రి షహనాజ్ ఫాతిమా రాసిన 'ఆకాశ సముద్రాలు' పుస్తకాన్ని బుధవారం ఫిల్మ్‌భవన్‌లో అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్ ఆవిష్కరించారు. సమాజాన్ని చాలా నిశితంగా పరిశీలించి షహనాజ్ ఫాతిమా ఈ పుస్తకం రాశారన్నారు. అన్ని కవితలు ఆలోచింపజేసేలా ఉన్నాయని తెలిపారు. ఆమె కలం నుంచి మరిన్ని కవితలు జాలువారాలని అన్నారు.



గంగాధరలో మహిళలతో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



చొప్పదండిలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ

మహిళ సంక్షేమమే ధ్యేయం

- ఘనంగా మహిళ దినోత్సవం
- చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ ఆధ్వర్యంలో మధురానగర్ చౌరస్తాలో మహిళలతో భారీ ర్యాలీ, సమావేశం
- పలువురు మహిళలకు సన్మానం

హుజూరాబాద్/చొప్పదండి/హుజూరాబాద్‌రూరల్/గంగాధర/సైదాపూర్/శంకరపట్నం/రామడుగు/వీణవంక/చిగురుమామిడి/జమ్మికుంట/గన్నేరువరం/తిమ్మాపూర్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో, కార్యాలయా ల్లో వేడుకలు నిర్వహించి కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జీపీ కార్యాలయాల్లో మహిళా సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా జీపీ కార్మికులకు, ఆశా కార్యకర్తలను సన్మానించారు. ఈ సందర్భంగా మహిళ సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తూ, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తా వద్ద మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలతో భారీర్యాలీ నిర్వహించారు. చొప్పదండి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ ఆధ్వర్యంలో మహిళా కౌన్సిలర్లు కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, మేనేజర్ ప్రశాంత్‌కుమార్, రవీందర్, అంజయ్య, శ్రీధర్‌రెడ్డి, పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ రమేశ్‌బాబు హాజరై మహిళలను శాలువతో సన్మానించారు. హుజూరాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక కేక్ కట్ చేశారు. తపాలా కార్యాలయంలో మహిళ ఉద్యోగులను తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ ఘనంగా సన్మానించారు. తిమ్మాపూర్ జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాలలో మహిళలకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ సాగర్‌రావు హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తున్నారని కితాబిచ్చారు. వక్తృత్వ పోటీల్లో విజేతలకు మొదటి మూడు బహుమతులు అందించారు. శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ప్రసాద్‌రాజు ఆధ్వర్యంలో మహిళాదినోత్సవ వేడుకలునిర్వహించారు.



మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ సాగర్‌రావు



వేడుకల్లో అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి



సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఎంపీపీ వనితను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు



కేక్ కట్ కట్‌చేస్తున్న వెంకటేశ్వర్లపల్లి సర్పంచ్ పద్మజ



కేక్ కట్‌చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక



ఎంపీపీ కవితను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు



శంకరపట్నం: కేక్ కట్ చేస్తున్న మహిళలు

కట్టపై చెట్లను తొలగించాలి



వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

గన్నేరువరం: మండలకేంద్రం గన్నేరువరం చెరువు కట్టపై రహదారికి ఇరువైపులా చెట్లను తొలగించాలని సీపీఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిషత్‌లో ఇన్‌చార్జీ ఎంపీడీవో నర్సింహారెడ్డికి వినతిపత్రం అందించారు. రహదారికి ఇరువైపులా ముళ్లచెట్ల కొమ్మలు వాహనాలకు అడ్డుగా వస్తున్నాయన్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని ఈ రహదారి నుంచి జిల్లా కేంద్రం కరీంనగర్‌కు వందలాది వాహనాల్లో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారన్నారు. గతంలో ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయని, అధికారులు స్పందించి వెంటనే రహదారికి అడ్డుగా ఉన్న చెట్లతో పాటు కొమ్మలను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చొక్కల శ్రీశైలం, కోశాధికారి గర్శకుర్తి శ్రీనివాస్, నాయకులు బోయిని మల్లయ్య, కూన మల్లయ్య, జాలి గోపయ్య, మఠం రామచంద్రం, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ



పరీక్షప్యాడ్లతో విద్యార్థులు

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు బుధవారం గంగిశెట్టి మధురమ్మ ట్రస్టు నిర్వాహకుడు విశ్రాంత గణిత ఉపాధ్యాయుడు గంగిషెట్టి జగదీశ్వర్ పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

హుజూరాబాద్‌రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని దమ్మక్కపేట రైతువేదికలో రైతులకు వరిసాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈవో సతీశ్ మాట్లాడుతూ.. తడి,పొడి విధానం ద్వారా మీథేన్ కాలుష్యకారకం విడుదల కాకుండా ఉంటుందన్నారు. తడి పొడి పద్ధతిలో వరిసాగు చేసే రైతులు నాటువేసిన రెండు వారాల తర్వాత ఈ పద్ధతిని ప్రారంభించాలన్నారు. చౌడు నెలల్లో ఈ పద్ధతిని ఆచరించారాదన్నారు. కార్యక్రమంలో పద్మపాని స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ చింతల కొండల్‌రెడ్డి, కౌన్సిలర్ మెర్గు కొండల్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ రమేశ్, రైతుబంధు సమితి సభ్యుడు మునిగంటి సమ్మిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

కరీంనగర్‌టౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బందికి బుధవారం కార్డియో పల్మనరీ రెసిస్టేషన్ (సీపీఆర్)పై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఆకస్మిక గుండెపోటు మరణాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్డియాక్ అరెస్ట్‌తో ఒక్కసారిగా కుప్పకూలి పోయినప్పుడు ఆ వ్యక్తికి దగ్గర ఉన్న వారు ఎలా స్పందించాలనే అంశంపై వివరించారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో మనిషిని ఎలా బ్రతికించవచ్చో నేర్పించారు. ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ గుర్రం కిరణ్, క్రిటికల్ కేర్ కన్సల్టెంట్ డాక్టర్ అక్షయ్‌కుమార్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రసాభాసగా మండల సభ

- మిషన్ భగీరథ నీరు అందించడం లేదని నిలదీత
- బిల్లుల చెల్లింపులో జాప్యంపై ఆగ్రహం
- ఎంపీడీవో తీరుపై సర్పంచ్ మండిపాటు
- గౌరవం దక్కలేదని మహిళా సర్పంచ్ కంటతడి



మాట్లాడుతున్న ఎంపీపీ కేతిరెడ్డి వనిత

తిమ్మాపూర్: మండల సర్వసభ్య సమావేశం బుధవారం రసాభాసగా సాగింది. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కేతిరెడ్డి వనితారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారుల పనితీరుపై అధికార పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ గ్రామంలో ఇంటికి నాలుగు వందల లీటర్ల నిరందిస్తామని మిషన్ భగీరథ అధికారులు హామీ ఇచ్చారని ఇప్పటివరకు నెరవేరలేదని నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేశ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. నాలుగేళ్ల క్రితం తాను సర్పంచ్‌గా ఉన్న సమయంలో తాగునీటికోసం చేసిన బిల్లులు ఇప్పటికి చెల్లించలేదని సభాదృష్టికి తీసుకెళ్లారు. ఉపాధిహామీ బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోందని, బిల్లులు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఎల్లయ్య కోరారు. వాటర్‌ట్యాంకర్ బిల్లులు రావడంలేదని సర్పంచ్ ఉమారాణి అన్నారు. మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని, ఈ పథకం అస్తవ్యస్తంగా ఉందని అధికార పార్టీ ఎంపీటీసీలు, సర్పంచులు అధికారులను నిలదీశారు. లక్షల రూపాయలు అప్పులుచేసి పనులు చేపట్టినా బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నల్లగొండ వారసంత(అంగడి) భూమిని అన్యా క్రాంతం చేయకుండా కాపాడాలని సర్పంచ్ దన్నమనేని శోభ కోరారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని ఈ భూమికి డీటీసీపీ అనుమతి ఇవ్వొద్దన్నారు. సమావేశంలో జరిగిన ప్రతీ అంశాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని ఎంపీపీ హామీ ఇచ్చారు.

ఎంపీడీవోపై మన్నెంపెల్లి సర్పంచ్ ఫైర్...

అప్పులు చేసి రోడ్డు పాలవుతున్నామని కుటుంబంతో సహా ఆత్మహత్య తప్ప వేరే మార్గం కనిపించడం లేదని మన్నెంపల్లి సర్పంచ్ అంజయ్య ఆవేదన వ్యక్తం చేస్తుండగా ఎంపీడీవో రవీందర్‌రెడ్డి బెదిరించడంపై సర్పంచ్ మడ్డిపడ్డారు. లక్షల్లో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని దానికి సమాధానం ఎవరు చెప్తారని మండిపడ్డారు. అనంతరం ఇటీవల ఎల్ఎండీలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి మండల సర్పంచ్‌లకు గౌరవం దక్కలేదని ఉమారాణి కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో సభ్యులు ఆమెకు నచ్చజెప్పారు. సమావేశంలో ఎంపీపీ కేతిరెడ్డి వనిత, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, మిషన్ భగీరథ డీఈలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో వైఎస్సార్‌టీపీ శ్రేణుల నిరసన



నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌టీపీ మహిళ నేతలు

మానకొండూర్: రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, నేరాలపై నిరసనగా మానకొండూర్ మండలకేంద్రంలో వైఎస్సార్‌టీపీ మహిళ నేతలు నల్లబ్యాడ్జీలు నోటికి ధరించి బుధవారం నిరసన తెలిపారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మానకొండూర్‌లో వైఎస్సార్‌టీపీ నాయకురాళ్లు పల్లెమీద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలి పారు. మానకొండూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ దుబ్బ నీరజ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత కరువైందన్నారు. అత్యాచారాలు, అఘాయిత్యాలతో తెలంగాణ ఘోషిస్తోందన్నారు. బయటకు వెళ్లాలంటే మహిళలు యువతులు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారాన్నీ అడ్డుపెట్టుకుని మహిళలు, యువతులు, బాలికలపై ఘోరాలకు పాల్పడుతున్నారన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ప్రేమలత, లక్ష్మీ, అరుణ, భూలక్ష్మీ, రాజమ్మ, రాంరెడ్డి, నారాయణ, శ్రావణ్ పటేల్, బాపురెడ్డి పాల్గొన్నారు.

ఆసుపత్రి వర్కర్లను విధుల్లోకి తీసుకోవాలి



కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న వర్కర్స్

జమ్మికుంట: జమ్మికుంట ప్రభుత్వాస్పత్రిలో పదేళ్లుగా పేషెంట్‌కేర్, శానిటైజేషన్, సెక్యూరిటీ గార్డులుగా పనిచేసిన వర్కర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్‌చేశారు. పట్టణంలోని గాంధీచౌక్ వద్ద ప్రభుత్వాస్పత్రిలో పదేళ్లుగా పనిచేసిన వర్కర్స్‌ని తొలిగించడంతో ఆసుపత్రి ఎదుట దీక్షచేస్తున్నారు. ఈక్రమంలో బుధవారం విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి, కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పని చేసిన కార్మికులను విధులనుంచి తొలింగించడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. రానున్న రోజుల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ గేరా రాజకుమారి, బండ సురేశ్, కార్మికులు సరోజన, కళావతి,సంధ్య, లలిత, స్రవంతి, జయలక్ష్మి, రేణుక, భారతి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

స్వామివారికి పట్టు వస్త్రాలు, పుస్తె, మెట్టెలు అందజేత



పట్టు వస్త్రాలు అందజేస్తున్న పద్మశాలీ కులస్తులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోబ్రహోత్సవాల సందర్భంగా బుధవారం గ్రామానికి చెందిన పద్మశాలీ కులస్తులు స్వామివారికి పట్టువస్త్రాలు, పుస్తె,మెట్టెలు, తలంబ్రాలతో పాటుగా సారె అందించారు. కార్యక్రమంలో ఆలయాభివృద్ధి కమిటీ చైర్మన్ నార్ల రమేశ్, పూజారి డింగిరి సత్యనారాయణాచార్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కొలిపాక మల్లయ్య, నాయకులు మచ్చ లచ్చయ్య, మల్లేశం, నాగరాజు, కమలాకర్, సత్యనారాయణ, మోర భద్రేశం పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



గంగాధర: రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

గంగాధర: మండలంలోని గర్శకుర్తిలో శ్రీ వేంకటేశ్వరస్వామి రథోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథంపై ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించి తాళ్లతో లాగుతూ గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట ఊరేగింపు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయాభివృద్ధి కమిటీ చైర్మన్ కల్వకోట శ్రీనివాస్‌రావు, చొప్పదండి ఎమ్మెల్యే సతీమణి దీవెన, సర్పంచ్ అలువాల నాగలక్ష్మీ, ఎంపీటీసీ తడిగొప్పుల రజిత, సర్పంచ్‌లు దామోదర్, విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెదురుగట్టులో రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

చొప్పదండి: మండలంలోని వెదురుగట్టు గ్రామంలో బుధవారం శ్రీవేంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పాటు, పరిసర గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథంలో ఊరేగించారు. భక్తులు ఎదురు స్వాగతం పలికి కానుకలు సమర్పించారు.

సాయి ఆలయంలో చండీహోమం



హోమం నిర్వహిస్తున్న సాయి భక్తులు

చొప్పదండి: మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనోత్సవాల్లో భాగంగా బుధవారం చండీహోమం నిర్వహించారు. ఆలయంలో నూతనంగా నిర్మించిన మండపంలో గురువారం విగ్రహాన్ని ప్రతిష్టించనున్నారు. ఆలయ ట్రస్టీ నిర్వాహకుల ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహించారు. సుమారు రెండు వందల వరకు జంటలు హోమం క్రతువులో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన



విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న పూజారులు

చిగురుమామిడి: మండలంలోని కొండాపూర్‌లో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై భజనలు చేశారు. చిగురుమామిడి జెడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, బీజేపీ మండల అధ్యక్షుడు డి.లక్ష్మినారాయణ, విగ్రహదాత వినయ్‌బాబు, అక్కు శ్రీనివాస్ పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

సీఎస్పీ పాయింట్ సేవలు మంజూరు

చిగురుమామిడి: బ్యాంకు నుంచి ఖాతాదారులకు సకాలంలో సరిపడా డబ్బులు ఇవ్వలేకపోతున్నామని, ఖాతాదారుల సౌలభ్యం కోసమే సీఎస్పీ పాయింట్ సేవలు ప్రారంభిస్తున్నట్లు మండలంలోని ఇందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ అశిష్‌గోలే అన్నారు. బుధవారం ఇందుర్తి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో సీఎస్పీ సేవలను అందె పూజకు కేటాయించగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఖాతాదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సీఎస్పీ పాయింట్ ద్వారా ఖాతాదారులు రూ.10వేల వరకు విత్‌డ్రా చేసుకోవచ్చన్నారు. రైతుబంధు, ఆసరా పింఛన్లు ఏలాంటి కమీషన్ లేకుండా విత్‌డ్రా చేసుకోవచ్చన్నారు. అలాగే స్వశక్తి మహిళలు, ఇతర ఖాతాదారులు 30వేల వరకు డిపాజిట్ చేయవచ్చన్నారు. ప్రతిదానికి రోజు కూడ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అందె స్వరూప, ఉపసర్పంచ్ తోట సతీష్, ఎంపీటీసీ అందె స్వప్న, సీఎస్పీ బ్యాంకు మేనేజర్ లక్ష్మణ్, ఫీల్డ్ ఆఫీసర్ రమేశ్, జర్నలిస్టు రఘునాథరెడ్డి, వార్డు సభ్యులు శ్యామల, సిరాజ్‌పాషా, డాక్టర్ శ్రీను, లతో పాటు గ్రామస్తులు ఖాతాదారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'షెబేబరత్' వేడుకలు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

జమ్మికుంట: ముస్లింల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా జమ్మికుంట మండలంలోని బిజిగిరిషరీఫ్ హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లాహ్ అలై దర్గా, పట్టణం, మండలంలో మసీదుల్లో ముస్లింలు భక్తి శ్రద్ధశలతో షబేబరాత్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాబాన్ మాసంలో మృతిచెందిన తమ పూర్వీకుల అత్మకు శాంతి చేకూరాలని వారి సమాధుల వద్ద ప్రార్థనలు చేశారు. ఈక్రమంలో మత గురువులు మౌలానా యాసీన్, ఖాజాపాషా ఖురాన్‌లోని సుక్తులు, అల్లాహ్ సందేశాలను వివరించారు. దర్గాలోని సమాధులను దర్శించుకున్నారు. రాత్రంతా జాగరం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సయ్యద్‌సమీర్, ఉపాధ్యక్షుడు మోహమ్మద్ అబ్దుల్ కరీం, కార్యనిర్వహణ ఆధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, కార్యదర్శి జమాల్ అష్రఫ్, కోశాధికారి మహమూద్, నమిమొద్దీన్, సభ్యులు సాదిక్, లతీఫ్‌హుస్సేన్, జలీల్, తాజ్, సమీర్ పాల్గొన్నారు.